Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org

Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org

# క్యాన్సర్ అంటే మరణం కాదు

## మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ క్యాన్సర్ ప్లాన్

మనందరికీ వినడానికి భయంకరంగా అనిపించే వ్యాధి క్యాన్సర్. అత్యంత భయంకరమైన, ప్రాణాంతకమైన వ్యాధులలో ఒకటి. క్యాన్సర్ వలన ప్రమాదంలో పడకుండా ఉండాలంటే క్రమబద్ధంగా చెకప్స్, పరీక్షలు చేయించుకోవడంతో పాటుగా ఆర్థికంగా మీపై భారం పడకుండా కాపాడుకోవాలి.



ఎక్కువమంది సాధారణంగా చేసే తప్పులలో ముఖ్యమైనది, చికిత్సకు అయ్యే ఖర్చులను సరిగా అంచనా వేయడంలో విఫలం కావడం. రోగికి వచ్చింది ఏ విధమైన క్యాన్సర్, ఇప్పుడు అది ఏ దశలో ఉన్నది, ఎంత సంక్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్నది అంచనా వేసి క్యాన్సర్ చికిత్సలలో కీమోథెరపీ, రేడియేషన్, ఇంకా రక్తమార్పిడి చికిత్సలు చేస్తారు. ఈ ఖర్చు దాదాపు 7 నుంచి 10 లక్షల రూపాయలు ఉంటుంది. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు పెట్టవలసి రావడం వలన రోగిని, వారి కుటుంబ సభ్యులను త్రీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తుంది. పిల్లల చదువు, వివాహం కోసం, లేదా రిటైర్మెంట్ కోసం దాచుకున్న డబ్బు జబ్బుకే ఖర్చుయిపోతే తర్వాత రోగి మీద అదనపు భారం పడుతుంది. అందుకే క్యాన్సర్ కవర్‌తో కూడిన జీవిత బీమా పాలసీ తీసుకోవడం ఉత్తమం. దాని ద్వారా మీ కుటుంబాన్ని ఈ వ్యాధి కారణంగా ఎదురయ్యే ఆర్థిక భారం నుంచి కాపాడవచ్చు. .

### ప్రయోజనాలు...

1. అత్యుత్తమ హాస్పిటల్‌లో పొందే మెరుగైన చికిత్స ఏదైనా ఖర్చుతో కూడుకుని ఉంటుంది. ఏకమొత్తంలో స్టాండలోన్ క్యాన్సర్ పాలసీ ద్వారా మందులు, చికిత్స తర్వాత సంరక్షణ మొదలైన వాటిని సైతం కవర్ చేసి, ప్రభావితమైన కుటుంబానికి అవసరమైన ఆర్థిక స్థిరత్వం అందిస్తుంది.

2. క్యాన్సర్ బీమా పథకం స్వాభావికంగా సంపూర్ణమై ఉంటుంది. క్లిష్టమైన క్యాన్సర్ ఇన్సూరెన్స్ ప్లాన్ మీకు అన్ని దశలలోనూ సంరక్షణ అందిస్తుంది. తద్వారా అత్యంత ఖరీదైన క్యాన్సర్ చికిత్సలో ఎదురయ్యే ఖర్చుకు అవసరమైన నిధిని సృష్టిస్తుంది. అంతే కాకుండా మీ సాధారణ ఆరోగ్య బీమా నిధిని ఇది వాడుకోదు. ఖరీదైన చికిత్స అయినప్పటికీ ఈ వ్యాధి ఉంటే దాని కిందనే కవరేజీ లభిస్తుంది. తరచుగా ఫ్యామిలీ ఫ్లోటర్‌గా ఈ బీమా పాలసీ తీసుకుంటూ ఉంటారు. దీనివలన ఒక సభ్యుని ఆరోగ్య కవరేజీ క్యాన్సర్ సమయంలో ఇతర కుటుంబ సభ్యుల వాటాను కూడా వాడుకుంటుంది. కాని అదే కనుక క్యాన్సర్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్ అయితే మొత్తం కుటుంబపు ఆరోగ్యానికి నిర్దుష్టమైన వ్యాధులకు ప్రత్యేక కేటాయింపులు ఉంటాయి.

3. స్పెషలైజ్డ్ క్యాన్సర్ ఇన్సెరెన్స్ ప్లాన్, హాస్పిటలైజేషన్ ఖర్చులకు మించి బీమాను అందిస్తుంది. అత్యధిక చికిత్స ఖర్చులను సైతం ఇది కేస్ త్రీవ్రత బట్టి అందిస్తుంది. ఇదొక్కటే కాదు, తొలిదశలోనే గుర్తించి హాస్పిటలైజేషన్ అవసరం లేకపోయినా డబ్బు చెల్లిస్తుంది.

4. ఈ ప్లాన్ ఒకరకంగా నూతన జీవితాన్ని ప్రసాదిస్తుంది. తొలి దశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే, స్టాంలోన్ క్యాన్సర్ ఇన్సూరెన్స్ ప్లాన్ 20-25 శాతం ఏకమొత్తంను కవరేజీ అందిస్తుంది. అదీ భవిష్యత్ ప్రీమియంలు చెల్లింపులు చేయనవసరం లేకుండా చేస్తాయి. దీనితో హాస్పటలైజేషన్ తర్వాత 3-5 ఏళ్ల పాటు నిధుల లేమితో సతమతమవుతూ ఆర్థిక భారాన్ని పొందేవారికి ఇది ఆ భారాన్ని తగ్గిస్తుంది.

5. క్యాన్సర్‌ను నిర్ధారించినప్పుడు, మీ సంపాదన త్రీవ్రంగా ప్రభావితం కావచ్చు. ఒకవేళ తర్వాత దశలో కనుగొంటే చాలావరకూ క్యాన్సర్ పాలసీలు అదనపు ఆదాయ ప్రయోజనంతో పూర్తి కవరేజీని అందిస్తున్నాయి.

అలోక్ ఖాన్,
మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ డైరెక్టర్
అండ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్